మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట



# అధికారులంతా అందుబాటులో ఉండాలి

- భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి
- సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి
- ఎరువులు కొరత రానీయొద్దు
- మండలాల్లో రేషన్ కార్డులు పంపిణీ చేయాలి
- అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ జి. రవినాయక్



సమీక్షలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 26, ప్రభాతవార్త:** వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ జి. రవినాయక్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకిలతో కలిసి రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖ,అగ్నిమాపక శాఖ,విద్యుత్, మత్స్య,వ్యవసాయ శాఖ,పశు సంవర్ధక శాఖ, ఆపదమిత్ర వాలంటీర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించి వర్షాకాలంలో విపత్తులు సంభవించకుండా ముందు జాగ్రత్త ప్రణాళిక, సీజనల్ వ్యాధులు నియంత్రణ,వ్యవసాయ పంటలకు ఎరువులు లభ్యత, రేషన్ కార్డుల పంపిణీపైసమీక్షించి తగు సూచనలు చేశారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖ ద్వారా తీసుకుంటున్న చర్యలు వివరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించి ఆదేశాలు జారీ చేశారని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు ఉమ్మడి జిల్లాల వారీగా స్పెషల్ ఆఫీసర్‌లను పర్యవేక్షణకు నియమించినట్లు తెలిపారు. జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికననుసరించి భారీ వర్షాలు కురిసినా ఎటువంటి విపత్తు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా పని చేయాలని అన్నారు లోతట్టు ప్రాంతాలు వరద నీరు చేరే ప్రాంతాలు గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా సిద్ధంగా ఉండాలని అన్నారు. మ్యాన్ హోల్స్ ఉంటే మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు ప్రమాదం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,డ్రైన్‌లు క్లీన్ చేయాలని సూచించారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు, చెరువు లు నీటి మట్టం రెగ్యులర్‌గా మానిటర్ చేయాలని, పూర్తి నీటి మట్టంతో నిండిన చెరువులు తెగిగండి పడే ప్రమాదం ఉందని ,చెరువు కట్ట బలహీన పడిగండి పడితే తగు మెటీరియల్‌తో సిద్ధంగా ఉండాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో కాజ్ వేలను అర్‌బి, పంచాయతీ అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. విద్యుత్ షాక్ వలన మెరుపులు పడి చెట్లు,ట్రాన్స్ఫార్మర్‌ల వద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, ఇటువంటి సంఘటనలు జరగకుండా అవగాహన కలిగించాలన్నారు.ఖాళీ ప్రదేశాల్లో నీరు నిలవ లేకుండా తొలగించాలని,నీరు నిలువతో దోమలు వృద్ధి చెందుతాయని అన్నారు. డెంగ్యూ, మలేరియా,సీజనల్ వ్యాధులు, అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పారిశుధ్యం దృష్టి సారించాలని,పరిశుభ్రత చర్యలు,వైద్య ఆరోగ్య శాఖ అవసరమైన చోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు.పరీక్షల నిర్వహణకు అవసరమైన కిట్‌లు సిద్ధంగా ఉండాలని అన్నారు విపత్తు జరిగిన అగ్నిమాపక శాఖ 20 మంది శిక్షణ పొంది ఉండాలని అన్నారు.ఉమ్మడి నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ 100 మంది కూడా తమ సేవలు అందిస్తారని తెలిపారు.ఆపద మిత్ర వాలంటీర్ ల సేవలు కూడా గ్రామాల్లో వినియోగించుకోవాలని అన్నారు.సోషల్ మీడియా లో వచ్చే వార్తలు పోలీస్ శాఖ మానిటర్ చేయాలని సూచించారు.నిరంతర వర్షాల వలన శిధిల భవనాలు కూలే ప్రమాదం ఉన్నందునా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి



- వసతి గృహంలో, విద్యాలయాల్లో మెస్ కమిటీతో పాటు రిజిస్టరు నిర్వహించాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, జూలై 26 ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ సెంటర్‌ఆఫ్ ఎక్సలెన్స్ నుండి అత్యధికంగా ఐ.ఐ.టి, ఎన్.ఐ.టి ల్లో సీట్లు సాధించేందుకు అధ్యాపకులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ మేరకు వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు, విద్యాలయాల్లో భోజనం చేసే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. వంటగది, పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. శనివారం ఉదయం వనపర్తి పట్టణంలోని భగీరథ కాలనీలో గల నర్సింగ్ కళాశాల, మర్రి కుంట వద్ద గిరిజన సంక్షేమ శాఖ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. నర్సింగ్ కళాశాల వసతి గృహంలో వంట గది, స్టోర్ రూమ్‌ను తనిఖీ చేశారు. విద్యార్థుల ద్వారా మెస్ కమిటీ ఖచ్చితంగా ఉండాలని, రిజిష్టర్ నిర్వహణ జరగాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంది, ఏమైనా సమస్యలు ఉన్నాయా అనిఅడిగి తెలుసుకున్నారు. వచ్చే వంట సరుకుపై చివరి గడువు తేదీ పరిశీలించాలని, గడువు తీరిన సరుకు, నాణ్యత లేని సరుకు వస్తె తిరిగి పంపించాలని, ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులను సూచించారు. అనంతరం మర్రికుంట వద్ద ఉన్న గిరిజన సంక్షేమ శాఖ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలను సందర్శించారు. గత సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఎంతమంది ఉత్తీర్ణత సాధించారు. ఐఐటి, ఎన్‌ఐటిలలో ఎంతమంది సీట్లు సాధించారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం 11 మంది విద్యార్థులు ఐఐటీలో సీటు సంపాదించాలని ప్రిన్సిపల్ వివరించారు.స్పందించిన కలెక్టర్ వచ్చే సంవత్సరం ఈ కళాశాల నుండి అత్యధిక సంఖ్యలో ఐఐటి, ఎన్‌ఐటిలలో సీట్లు సంపాదించే విధంగా బోధన జరగాలని సూచించారు. సీట్లు పొందిన వారిని, అధ్యాపకులను కలెక్టరేట్‌లో సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. 9, 11వతరగతి విద్యార్థులకు కంప్యూటర్ కోడింగ్‌తరగతులు నిర్వహించాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని తెలియజేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు పైథాగ్రస్ సబ్జెక్ట్ బోధించిన కలెక్టర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు కలెక్టర్ సామర్థ్య పరీక్ష నిర్వహించారు. పైథాగ్రస్ సబ్జెక్ట్ లో ప్రశ్నలు వేసి బోర్డుపై సమాధానాలు రాబట్టారు. కలెక్టర్‌వేసిన ప్రశ్నలకు విద్యార్థులు -మిగతా2లో..

# నాకు రాజకీయ భిక్ష పెట్టింది పాలమూరే..

- జిల్లా ప్రాజెక్టులను సీఎం పట్టించుకోలె
- కులగణన ఒక బూటకమం
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్‌రావు




సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్‌రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై26, ప్రభాతవార్త:** పాలమూరు తనకు రాజకీయ బిక్ష పెట్టిందని ఆత ఆత్మపాలమూరు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్‌రావు పేర్కొన్నారు. తన ఆత్మ పాలమూరుఅని, ఇక్కడి నుంచే రాజకీయంగా ఎదిగానని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళంలో ఆయన మాట్లాడారు. కుల గణన ఒక బూటకమని ఆరోపించారు. కాంగ్రెస్ కులగణన చేపట్టి 46శాతం బీసీలు ఉన్నారని తేల్చారని, 42శాంత బీసీలకు రిజర్వేషన్ ప్రకటించి అందులో 10శాతం ముస్లింలుక ఇస్తే బీసీలకే మిగిలింది 32శాతమేనని కులగణన ఒక బూటకమని విమర్శించారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 19నెలలు కావస్తున్నా నెట్టెంపాడు, జూరాల ప్రాజెక్టులను పూర్తి చేయలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతన ప్రాజెక్టును పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎంత మందిని బిసి ముఖ్యమంత్రులు చేశారో చెప్పాలని, మోడీ క్యాబినెట్లో 27 మంది బీసీమంత్రులు ఉన్నారని స్పష్టం చేశారు. రేవంత్ క్యాబినెట్లో కేవలం ఇద్దరు బీసీ మంత్రులుకు మాత్రమే అవకాశం కల్పించారని ఆరోపించారు. రాష్ట్రంలో బీసీ హాస్టల్‌లో పిల్లలు చనిపోతున్న పట్టించుకోవడం లేదని, పురుగుల అన్నం తిని ఆసుపత్రి పాలవుతున్న వారిని అడిగే దిక్కు లేకుండా పోయిందని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోకుండా అవార్డుల కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్తున్నారని ఆరోపించారు. అంతకముందు డీకే అరుణ వర్సెస్ బీజేపీరాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ కార్యకర్తల మధ్య కొంత వాగ్వాదం చోటు చేసుకున్నది. శాంతికుమార్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు.బీజేపీ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లాలని స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

## నేను ఓడిపోవాలని దావత్‌లు ఇచ్చారు

- పార్టీ వ్యతిరేఖులపై చర్యలు తీసుకోవాలి
- మీరు న్యూట్రల్‌గా ఉంటారని నమ్ముతున్నా..
- బీజేపీ అధ్యక్షుడి ఎదుట ఎంపీ డీకే అరుణ



మహబూబ్‌నగర్ఎంపీగా నేను ఓడిపోవాలని నా ఓటమి కోసం పని చేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ డీకే అరుణ కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పాలమూరు జిల్లా కార్యకర్తల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీ లైన్ క్రాస్ చేసినోళ్ల.. తోకలు కత్తిరించాల్సిందే అని కోరారు. కార్యకర్తలే పార్టీ కీ పట్టుగొమ్మలని, క్రమశిక్షణకు మారు పేరు బీజేపీ అని చెబుతామని, ఎకరికి టికెట్ ఇచ్చినా అందరం కలిసే పనిచేస్తామని చెప్పి పార్టీకి వ్యతిరేఖంగా పని చేసిన వారిపైచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జై శ్రీరామ్ అంటాము.. కదా.. శ్రీరాముని మీద ఒట్టేసి చెప్పండి మీరంతా బీజేపీకి అనుకూలంగా పని చేశారా..? గత ఎన్నికల్లో నేను ఓడిపోవాలని..ఎవరు పనిచేసారో..ఎవరు అనుకూలంగా పని చేసారో పార్టీ దగ్గర రిపోర్ట్ ఉన్నదని, ఆ రిపోర్ట్‌ను రాష్ట్ర అధ్యక్షులు పునర్ పరిశీలించాలని కోరారు. ఇలా క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరిస్తున్న వారిని వెంటనే పార్టీ నుంచి తొలగించాలి నూతన అధ్యక్షులు రామచందర్‌రావు ఆదిశగా ఆలోచించాలని కోరారు. మీరు న్యూట్రల్ గా ఉంటారు అని మేమంతా నమ్ముతున్నామంటూ చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో జాతీయ శాంతికుమార్‌ను సస్పెండ్ చేయాలంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. కౌన్సిల్ సభ్యురాలు జి.పద్మజా రెడ్డి , బండారి శాంతి కుమార్,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగురావు నామాజీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్‌రెడ్డి, నాయకులు ఎగ్గినినర్సింలు, డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి, పడాకుల బాలరాజు, జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి, నాగిలి గారి రమేష్ కుమార్, రాజేష్ ,కొండా ప్రశాంత్ రెడ్డి నాగేశ్వర్‌రెడ్డి ,పాండురంగారెడ్డి, రాపోతుల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

# జూరాలకు పోటెత్తిన వరద

- 75వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- 12 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల
- శ్రీశైలం డ్యాం 2 గేట్లు ఎత్తివేత



శ్రీశైలం డ్యాం 2 గేట్లు ద్వారా నీటి విడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 26, ప్రభాతవార్త:** జూరాల డ్యామ్‌కు వరద పోటెత్తుతున్నది. ఎగువన కర్ణాటక ప్రాంతంలో గత మూడు రోజులకు కురుస్తున్న వర్షాలకు వరద ప్రవాహం పెరుగుతున్నది. జలాశయానికి శనివారం 75,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.284టీఎంసీల నీటినిల్వ ఉన్నది. పవర్ హౌస్‌కు 34,286 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 47000క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా బీమా లిఫ్టు -2కు 750 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్‌కు 315 క్యూసెక్కులు, నెట్టెంపాడుకు750,ఆర్డీఎస్‌కెనాల్‌కు 150క్యూసెక్కులు,ఎడమ కాలువకు 550క్యూసెక్కులు, కుడి కాలువకు 480క్యూసెక్కులు, సమాంతర కాలువకు 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 72,445క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

**882 అడుగులకు చేరిన శ్రీశైలం డ్యాం:** శ్రీశైలం జలాశయానికి వరద పెరుగుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా డ్యాం జలకళను సంతరించుకున్నది. దీంతో ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలానికి జూరాల పవర్‌హౌజ్ ద్వారా 34286క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 35820క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 31928క్యూసెక్కుల వరద జలాశయానికి చేరుకుంటున్నది. డ్యాం నుంచి 1,02,122క్యూసెక్కులు దిగువకు విడుదలవుతున్నాయి. -మిగతా2లో..

# రైతు కుటుంబాల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



మార్కెట్ యార్డ్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, జూలై26 ప్రభాతవార్త:** రైతు సంక్షేమ, అభివృద్ధికై అనునిత్యం పనిచేస్తూ రైతుకు వెన్నుదన్నుగా ఉంటూ రైతన్నల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ రైతుల భూ సమస్యలను పరిష్కరించి రైతే దేశానికి వెన్నముక అన్న దిశగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, రైతుల కుటుంబాలు ఆర్థికంగా, వారి పిల్లలు విద్యా పరంగా అభివృద్ధి చెందేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రూ.2 కోట్ల 70 లక్షలతో షెడ్ గోదాం నిర్మాణానికి, రూ.49 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ మరమత్తులు, వేబ్రిడ్జి పనులకు మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్‌కుమార్‌యాదవ్, పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్‌లతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భూమి పూజ చేసి శంకుస్థాపనలు చేసారు. అనంతరం మార్కెట్ ఆవరణలో చైర్మన్ మనీలా సంజీవ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేఎల్‌ఐసాగునీటిని కల్వకుర్తి నుంచి మాడుగుల మండలం నాగిళ్ళ వరకు తీసుకొని రావడానికి నేను ఎంతో శ్రమించానని, స్వంతంగా ఖర్చు చేసి నియోజకవర్గానికి సాగు నీరు తెచ్చానని, ఇట్టి విషయాన్ని ఎక్కడైన బల్లగుద్ది ధైర్యంగా ఎక్కడ చెప్పడానికి సిద్ధమన్నారు. గతంలో అబివృద్ధి చేయలేదని నిందలు వేసిన... ఇప్పటికైనా ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత కూడా కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి మరింత పరుగులు పెడుతుందని, ఎవరో చేసిన పనులు నేను చేశానని చెప్పే అలవాటు నాకు లేదని, ఒకరిని విమర్శించాలని నాఉద్ధేశ్యం కాదన్నారు.వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ఇవే కాకుండా మరో రూ.7 కోట్ల తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేస్తానని, గత ప్రభుత్వాలు కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ రూ.6 కోట్ల నిధులను వనపర్తికి తీసుకొని వెళ్ళారని, దానిని రైతులు, నాయకులు ఎందుకు అడ్డుకోలేదు అన్నారు.కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌కు వచ్చిన ఆదాయం ఇక్కడే ఖర్చు చేసేందుకు అందరు సహకరించాలని కోరారు. సూమరు 600 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల అభివృద్ధి చేస్తున్నామన్నారు. సాగు నీరు రావడంతో ఎక్కువ విస్తీర్ణంలో రైతులు పంటలు సాగు చేయడంతో రైతుల ఇంట సిరుల పంట పడుతుందన్నారు. ప్రతిపక్ష నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారుని, దానికి దీటుగా సమాధానం చెప్పాలని స్థానిక నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా పొల్యూషన్ బోర్డుమెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి జరుగుతుందని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిల సహకారంతో మరింతగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి ప్రధాత, సాగునీరు, కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసేఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి కల్వకుర్తి ప్రజల,రైతుల, మార్కెట్ కమిటీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.అనంతరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కమిషన ఏజెంట్లు, రికార్డు గ్రేటర్ వ్యాపారులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు మార్కెట్ కమిటీ యార్డ్‌లో అభివృద్ధి పనులకు విచ్చేసిన ఎమ్మెల్యేకు మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతంపలికారు. అంతకు ముందు చారకొండ మండలంలోని జుపల్లి టూ నెమలి గుట్టు తాండ రోడ్డును, జూపల్లి నుంచి వంగరు గేట్ వరకు బిట్ రోడ్డుకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, నాయకులు గోళి సుదర్శన్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, మట్ట వెంకటయ్యగౌడ్, బాలునాయక్, మోతిలాల్‌నాయక్, రామకృష్ణ, అలీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్‌రెడ్డిలు, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాగులో కొట్టుకొపోయిన వృద్ధుడు మృతి



మృతి చెందిన పెద్ద జంగయ్య

**కల్వకుర్తి, జూలై 26 ప్రభాత వార్త:** కల్వకుర్తి మండలంలోని రఘుపతిపేట వద్ద దుందుభి వాగు దాటేందుకు ప్రయత్నించి వృద్ధుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... తెల్కపల్లి మండలం గౌరారం గ్రామానికి చెందిన పెద్ద జంగయ్య 65 వంగూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న తన కూతురిని చూసేందుకు వచ్చాడు.తిరిగి గౌరరం గ్రామానికి వెళ్తుండగా రఘుపతివేట దుందుభి వాగు ఉధృతిని గమనించని వృద్ధుడు పెద్ద జంగయ్య వాగు దాటేందుకు ప్రయత్నించి వాగులో కొట్టుకుపోయి మృతి చెందాడు. పెద్ద జంగయ్య మృతిపై కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అల్ఫా హోటల్‌లో అపరిశుభ్రత

- రూ.5 వేలు జరిమానా



అపరిశుభ్ర వాతావరణంలోనే తినుబండారులు తయారు చేస్తున్న దృశ్యం

**జడ్చర్ల, జూలై26, ప్రభాతవార్త:** జడ్చర్లలోని ఆల్ఫా హోటల్‌లో అపరిశుభ్రంగా ఉండడం వలన మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. హోటల్ లోపల భాగంలో సమోసాలు,ఇతర తినుబండారాలు తయారు చేసే ప్రాంతంలో చెత్తాచెదారంతో పాటు దోమలు, ఈగలతో అపరిశుభ్రంగా ఉండడం చూసి వెంటనే హోటల్ యజమాని సూరిని హెచ్చరించారు.ఇంకోసారి ఇలా అపరిశుభ్రంగా కనిపిస్తే హోటల్ మూసివేయాల్సి వస్తుందని చెప్పారు.ప్రజల ప్రాణాలతో చెలగాడం ఆడితే చర్యలు తీసుకుంటామన్నారు. యజమానికి రూ.5వేల జరిమానా విధించారు.శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, వార్డుఅధికారి కృష్ణారెడ్డి,శానిటరీ జవాన్ ప్రకాష్ పాల్గొన్నారు.

# వాగులపై బ్రిడ్జిలు నిర్మించండి మహాప్రభో

**ఊట్కూర్, జూలై 26 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలో వర్షాకాలంలో భారీ వర్షాలు పడ్డాయి అంటే చాలు బిజ్వార్, అవుసలోని పల్లి, పెద్దజట్రం, పాత పల్లి, కొత్తపల్లి మరియు పులిమామిడి గ్రామాల ప్రయాణికులు,విద్యార్థులు గుండె పగులుతున్నాయి. ఎందుకంటే ఆ మార్గాలలో వర్షం భారీగా కురిస్తే చాలు వాగులు దాటక బస్సులు రోడ్లపైనే ఆపుతున్నారు. రాత్రి అవుసలోనిపల్లి తర్వాత బిజ్వార్ మీదుగా వెళ్లే పెద్దజట్రం నర్వ బస్ రాత్రి 7.45 ప్రాంతంలో వాగు దాటదు అని రోడ్డు పైనే ఆపాడు. మహిళలు, పాఠశాల విద్యార్థులు ప్రయాణికులు వాగుదాటి నడుచుకుంటు వారి వారి గ్రామాలకు వెళ్ళారు. ఒకవేళ వాగుదాటే క్రమంలో ప్రమాదవశాత్తు కొట్టుకొని పోతే ప్రక్కనే ఉన్న చెరువులోకి పోయి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. వెంటనే ఆ గ్రామాల మధ్యలో ఉన్న వాగులపై బ్రిడ్జిలు నిర్మించాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా, ప్రజలు డిమాండ్ చేశారు.

# జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేయాలి

- నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్



మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్

**నారాయణపేట ప్రతినిధి, జూలై26 ప్రభాతవార్త:** జిల్లాలో జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేసేందుకు వైద్య శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్లో వైద్యశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జీవో 54 ప్రకారం ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించి, జనరిక్ మందుల ప్రమోట్ చేసేలా చూడాలని చెప్పారు. ప్రతీ ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో జనరిక్ మందుల దుకాణం ఏర్పాటు చేయించేందుకు వైద్య శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎన్ని జనరిక్ మెడికల్ స్టోర్‌లు ఉన్నాయని అదనపు కలెక్టర్ ప్రశ్నించగా జిల్లాలో మక్తల్, కోస్గి, నారాయణపేట పట్టణంలో మొత్తం మూడు ఉన్నాయని పీవో బిక్షపతి తెలిపారు. అయితే ఆ మూడింటితో పాటు మరికొన్ని జనరిక్ మెడికల్ స్టోర్స్ ఏర్పాటు చేసేందుకు వారం రోజులలో ప్రణాళికను తయారు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అప్పక్‌పల్లి వద్ద ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జనరిక్ మెడికల్ స్టోర్‌ను వీలైనంత తొందరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జనరిక్ మెడికల్ స్టోర్‌ను డీఆర్‌డీఏ ద్వారా మహిళా సంఘాల సభ్యులు, లేదా స్వచ్ఛంద సంస్థ సభ్యులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులలో (బీ ఫార్మసీ చేసిన వారు) ఎవరైనా ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. మద్దూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెప్పారు. కేంద్రం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు వైద్యులు జనరిక్ మందులనే రాయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప, వైద్య విధాన పరిషత్ నుంచి ఏవో గంగాధర్, జిల్లా ఆస్పత్రి వైద్యులు శైలజ, ఆదిత్య, ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడు డా. మల్లికార్జున్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఫార్మసిస్ట్ తుల్జారాం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో పైరవీలకు తావులేదు

- పదేళ్లలో జరగని అభివృద్ధి 18 నెలల్లో చూపించాం
- కాంగ్రెస్ అభివృద్ధిని ఓర్వలేక పోతోన్న బీఆర్ఎస్
- కేటీఆర్ ఓ చెల్లని రూపాయి
- దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి



లబ్ధిదారులతో ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)

**భూత్పూర్,జూలై 26,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలనలో పైరవీలకు తావులేదని,సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు నిష్పక్షపాలన అందిస్తున్నారని దేవరకద్ర ఎమ్మెల్యేగవినోళ్ల మధుసూదన్‌రెడ్డి(జీఎంఆర్) స్పష్టం చేశారు. శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కేవీఎన్ ఫంక్షన్ హాల్‌లో లబ్ధిదారులకు మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి,షాదీముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల్ని అందజేశారు. అనంతరం ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి సుస్థిరపాలనను అందిస్తున్నారన్నారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఎలాంటి పైరవీలకు తావివ్వకుండా అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామని,పదేండ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ ప్రజలకు ఏనాడు ఒక్క రేషన్‌కార్డు ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. అప్పుడు,ఇప్పుడుపేదలకు రేషన్‌కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.పదేండ్లలో జరగని అభివృద్ధిని రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని,తమ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పనికట్టుకుని అధికార దాహంతో కాంగ్రెస్‌పై అసత్యప్రచారాలు చేస్తున్నారని, కేటీఆర్ ఓ చెల్లని రూపాయని ఎమ్మెల్యే జీఎంఆర్ ఘాటుగా విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రేషన్‌షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని,దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం రు.13వేల కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 3625 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా,2100ఇండ్లు బేస్‌మేట్ పూర్తి చేసుకున్నాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో మాజీ సీఎం కేసీఆర్ అవినీతి వల్లే లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం కూలిందని,కాంగ్రెస్ హయాంలో నిర్మించిన శ్రీశైలం,నాగార్జున సాగర్,జూరాల ప్రాజెక్టులు చెక్కు చెదరకుండా ఉన్నాయన్న సంగతి గుర్తించాలన్నారు.పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పడావ్ పడిందని ఎద్దేవా చేశారు.పాలమూరు బిడ్డగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కోసం నిధులు మంజూరు చేస్తామని,ప్రాజెక్టును సత్వరం పూర్తిచేస్తామని ప్రకటించారన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన 305 నూతన రేషన్‌కార్డులు -మిగతా2లో..

## భారత జవాన్ల త్యాగాలు మరువలేనివి

**● రిటైర్డ్ జవాన్లను సన్మానించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు**



**రాజాపూర్, జూలై26 ప్రభాతవార్త:** కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకొని శనివారం రాజా పూర్ మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, ఎంపీ డీకే అరుణ మాజీ సైనికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడుతూ.. భరతమాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని ఆయన వ్యాఖ్యానించారు. 1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకిచొరబడ్డారని కార్గిల్‌ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నాం‌న్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించిందని కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్ల అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత్ భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారని ఈ సందర్భంగా భారత జవాన్ల పనితీరును ఆయన కొనియాడారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల.. పాత భవనం కూల్చివేయాలని నిరసన

**నారాయణపేట టౌన్, జులై 26 ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాత బిల్డింగ్‌ను కూల్చివేయాలని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాత భవనాన్ని పడగొట్టాలని, పిడిఎస్‌యు ఆధ్వర్యంలో శనివారం సెంటర్‌చౌక్‌లో నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గత దశాబ్దాలుగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొనసాగుతున్నదన్నారు. ఆ బిల్డింగ్ పాతది కావడంతో కొన్ని క్లాస్ రూమ్స్ పెచ్చులు ఊడిపోవడంతో, నూతనంగా గత 3 సంవత్సరాల కింద కొత్తగా కొన్ని క్లాస్ రూములను నిర్మాణం చేశారు. కానీ ఇప్పటికి కొన్ని క్లాసులు ఆ పాత బిల్డింగ్‌లోనే కొనసాగుతున్నాయన్నారు. ఈ పాత భవనాన్ని పడగొట్టాలని గతంలో స్థానిక ఎమ్మెల్యేకు, జిల్లా కలెక్టర్‌కు రాతపూర్వకంగా వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది. నిధులు మంజూరు అయ్యావని త్వరలోనే వర్క్ స్టార్ట్ చేస్తామని చెప్పారు. నేటికి దాని ఊసే లేదన్నారు. విద్యార్థులకు మూత్రశాలలు, మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితి ఉన్నదన్నారు. అకాల వర్షాలు పడుతున్న కారణంగా పై పెచ్చులూడిపోవడం గోడ దిమ్మెలు పడడంతో విద్యార్థులపై పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదన్నారు. అధికారులకు స్పందించి పాత బిల్డింగ్ ని కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, నందిని, సురేష్,దత్తు, స్వప్న, సుధాకర్, వెంకటేష్,వైశాలి, నవీనా, బాను ప్రియా,రాజేష్, హేమలత, అనిత, తారతో బాటు తదితరులు ఉన్నారు.

## నష్టపరిహారం చెక్కులు అందజేత

**నారాయణపేట, జూలై 26 ప్రభాతవార్త :** నారాయణపేట మండలపరిధిలోని పేరపళ్ళ గ్రామ రైతులు ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి కృషితో నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద తమ భూములను స్వచ్ఛందంగా ఇస్తున్న రైతులకు ప్రభుత్వం తరపున నష్ట పరిహారాన్ని చెక్కుల రూపంలో అందిస్తామని, ఇంకా ఏమైనా పరిహారం పెరిగితే మీకు కూడా అందిస్తామని హామీ ఇవ్వడంతో ఆర్డీఓ కార్యాలయంలో పేరపళ్ల గ్రామానికి చెందిన రైతులు తమ భూములను స్వచ్ఛందంగా ఇస్తూ సంతకాలు చేయడం జరిగింది. సాగునీరు అందించి ఈ ప్రాంత రైతుల జీవితాలు మార్చాలన్న సంకల్పంతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు కోసం భూములు ఇస్తున్న రైతులకు ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి, ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీఓ, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవరెడ్డి, భూసేకరణ ప్రతినిధి అడ్వకేట్ సతీష్ గౌడ్ నాయకులు శంకర్, వెంకటప్ప, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో యూరియా : సింగిల్ విండో చైర్మన్

**మద్దూర్, జూలై 26 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని దమగ్నాపూర్ సింగిల్ విండో సెంటర్లో యూరియా అందుబాటులో ఉందని సింగిల్విండో చైర్మన్ జి నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు వారి ఆధార్ కార్డు జిరాక్స్, పట్ట పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని మద్దూర్ హెడ్ క్వార్టర్ సింగిల్ విండ్ ఆఫీస్ దగ్గరలో సెక్రెటరీ కలిసి జిరాక్స్ లు ఇచ్చి తీసుకువెళ్లగలరని చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పాఠశాల ఎదుట ఏబీవీపీ నాయకుల ఆందోళన

**రాజాపూర్, జూలై 26 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు పాఠశాలలో విద్యనభ్యసించిన ఓ విద్యార్థినిని వేధిస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకుని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం పాఠశాల ముందు ఏబీవీపీ నాయకులు విద్యార్థులతో ఆందోళన చేపట్టారు.గత కొన్నాళ్లుగాఆ ప్రధానోపాధ్యాయుడు విద్యార్థుల పట్ల దురుసుగా వ్యవరిస్తున్నారని అలాంటి ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని వారు నినాదాలు చేశారు. అనంతరం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో ఆ ప్రధానోపాధ్యాయుడు ఎలా వ్యవహరించారని విద్యార్థులతోవారు అడిగి తెలుసుకున్నారు.ఈ విషయమై మండల విద్యాధికారి సుధాకర్ మాట్లాడుతూ.. విద్యార్థినిని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు వేధిస్తున్నట్లు తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని..ఈ విషయమై పూర్తి సమాచారం తెలుసుకుని విద్యార్థినిని వేధించినట్టు తెలితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంఘటన విషయమై ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావును ఫోన్‌లో సంప్రదించగా తనపై పాఠశాలకు చెందిన కొందరు ఉపాధ్యాయులు, కొందరు బయటి వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా తనపై బురద చల్లుతున్నారని, విద్యార్థులు తన పిల్లలతో సమానమని, నేను ఏ విద్యార్థినినీ వేధించలేదని, కావాలనే కొందరు నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## మాకు న్యాయం చేయాలి

### ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను కలిసిన లక్కాయిపల్లి దళితులు

**మద్దూర్, జూలై26 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని లక్కాయిపల్లి గ్రామానికి చెందిన దళితులు మా సొంత భూమి అయిన 105 సర్వే నెంబర్ 124 విస్తీర్ణం భూమిని మా తాతల కాలం నుంచి మేము సాగు చేస్తున్నాం. గ్రామానికి చెందిన కొందరు బీసీలు మా భూమిని ఆక్రమించడానికి ప్రయత్నం చేసి మాపై కులం పేరుతో దాడులు చేశారు. గత నెల 18వ తేదీ రోజు మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా జూలై రెండవ తేదీ రోజు పోలీస్ స్టేషన్లో పోలీసులుఎఫ్ఐఆర్ నమోదు చేశారు .అనంతరం డిఎస్పి విచారణకు వచ్చి వెళ్లిపోయారు. అనంతరం వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ కలవడం జరిగిందని బి వెంకటయ్య తెలిపారు.మాకు వారినుంచి ఎప్పుడైనా ఏఆపద అయిన రావచ్చని వారు అంటున్నారు.కలిసినవారిలో సాయిలు,బాబు,ఎల్లప్ప,రాములు,బుగ్గప్ప,రమేష్,అంజయ్య ఉన్నారు.

## భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

**నారాయణపేట టౌన్, జూలై 26 ప్రభాతవార్త :** నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందివ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం డిమాండ్ చేశారు. శనివారం భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో నారాయణపేట మండల తాహాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా భూనిర్వాశితులకు బేసిక్ ధర నిర్ణయించి 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బలవంతపు భూసేకరణ ఆపాలని రైతులను ప్రలోభలకు గురిచేసే పని పద్ధతులను మానుకోవాలని హితవు పలికారు. భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందివ్వకుండా అరకొర సహాయం అందించి ప్రలోభాలతో మోసంతో బలవంతంతో భూసేకరణకు ముందుకు వెళితే భూ నిర్వాసితులు ఐక్యంగా ఉండి పోరాటం చేస్తారని తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో హన్మంతు, లక్ష్మికాంత్, రాఘవేంధర్ గౌడ్‌తో బాటు తదితరులు ఉన్నారు.

## డాక్టర్‌ను విచారించిన జిల్లా వైద్యాధికారి

**పెబ్బేరు, జూలై26 ప్రభాతవార్త:** పెబ్బేర్ మున్సిపాలిటీలో స్థానిక రాఘవేంద్ర ఆసుపత్రిలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు బృందం విచారణ జరిపింది. పెబ్బేరు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన కాటేపాగ రాజు వ్యక్తి వికటించిన వైద్యంతో చనిపోయాడని వచ్చిన వార్తకు స్పందించిన జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు శనివారం రోజు రాఘవేంద్ర హాస్పిటల్‌లో విచారణ చేపట్టారు. వారు మాట్లాడుతూ సిసి ఫుటేజ్, అక్కడే విధులు నిర్వహిస్తున్న నర్సులను కూడాప్రశ్నించారు. ఓపి రిజిస్టర్‌ను చెక్ చేశారు.ఇందుకు సమాధానంగా డా. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ 19వ తేదీ రోజు సదరు మృతుడు వచ్చాడని మేడభాగంలో చిన్నపాటి వేడి గుళ్ళ కావటంతో నిడిల్‌తో గుచ్చి చీము తొలగించానని తెలిపారు. జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూజిల్లా సహాయ వైద్యాధికారి శ్రీనివాసును విచారణ అధికారిగా నియమించినట్లు తెలిపారు.పెంచికలపాడు గ్రామానికి చెందిన రాజుయొక్క కుటుంబ సభ్యులను విచారించి పూర్తి స్థాయి నివేదిక జిల్లా కలెక్టర్ కు అందిస్తామని తెలిపారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అలె శ్రీనివాసులు, డిప్యూటీ వైద్యాధికారి బి.శ్రీనివాసులు, మాస్ మీడియా రవికుమార్,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**● గద్వాల జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్**

**ఇటిక్యాల, జూలై 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచేలా గ్రామాలకు కేటాయించిన ఇందిరమ్మ నిర్మాణాలను పూర్తి చేయాలని ఆ దిశగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని బేస్‌మెంట్ లెంటల్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు ప్రతి సోమవారం బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ లబ్ధిదారులకు వివరించారు. శనివారం సాయంత్రం మండల పరిధిలోని కొండేరు గ్రామంలో 32 ఇండ్లు మంజూరు కాగా 22 ఇండ్ల నిర్మాణాలకు మార్కౌట్ ఇచ్చి వాటిలో నాలుగు ఇండ్లు బేస్ మట్టం పూర్తికాగా వాటిని జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్. ఆర్డీఓ శ్రీనివాసరావుతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. మణెమ్మ, సత్యమ్మ. సరోజమ్మ లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. బేస్‌మెంట్ పూర్తి కావడానికి అయ్యే ఖర్చు ఇంటి నిర్మాణానికి వాడే రాయి ఎక్కడినుండి తెస్తున్నారని దానికి ఎంత ఖర్చవుతుందని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే బేస్ మట్టం అనంతరం ఇంటిని నిర్మించేందుకు ఎలాంటి నిర్మాణ పనులు కొనసాగుతాయని హౌసింగ్ శాఖ ఇంజనీరింగ్ డిఈలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా బేస్ మట్టం పూర్తి కావడంతో లబ్ధిదారులు మంద సరోజమ్మ ఇంటికి మొదటి విడత లక్ష రూపాయలు బిల్లు వచ్చేందుకుగాను కలెక్టర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శిరాజు యాప్‌లో నమోదు చేశారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వంఆధ్వర్యంలో యాప్ కొనసాగుతుండగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మరో యాప్ తీసుకురావడంతో లబ్ధిదారుల వివరాల నమోదు ఎంత సమయం పడుతుందని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెచ్చిన యాప్ కుటుంబ సభ్యుల మొత్తం వివరాలు నమోదు చేస్తుండడంతో కొంత ఇబ్బందులు తలెత్తుతున్నాయని జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి జిల్లా కలెక్టర్ దృష్టికి గ్రామానికి 32 ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని వారంతం మొదట నిర్మించుకునేందుకు ఆసక్తి చూపారని ప్రస్తుతం కొంతమంది ఇండ్లు కట్టుకునేందుకు ముందుకు రావడం లేదని మంజూరై కట్టుకొని వారి జాబితా ప్రకారం కొత్తగా ఇండ్లు నిర్మించుకునేందుకు ఆసక్తి ఉన్న లబ్ధిదారులకు వాటిని మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరగా అలాంటి వారి జాబితాను పంచాయతీ కార్యదర్శి ఇవ్వాలని ఈ విషయంపై అధికారులతో మాట్లాడుతానని ఇందిరమ్మ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ సూచించారు. వైద్య సిబ్బంది ఒక్కొక్కటిగా పూర్తిగా క్షుణ్ణంగా జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ గ్రామంలో గర్భిణీలు బాలింతలు చిన్నారులకు వేసే వ్యాక్సినేషన్ పై అలాగే బిపి. షుగర్, టిబి వంటి వాటిపై అందిసున్న సేవలను కూడా కలెక్టర్‌కు వివరించారు. పూర్తిస్థాయిలో వైద్య సేవలపై దాదాపు గంటన్నర పాటు ఆరోగ్య ఉప కేంద్రంలో జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప,స్థానిక డా. రాధిక. ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్య సిబ్బంది ద్వారా వైద్య సేవలపై జిల్లా కలెక్టర్ పూర్తిగా సిబ్బందినిఅడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి డా. సిద్ధప్ప, హౌసింగ్ శాఖ డిఈలు కాశీనాథ్,నరేంద్రుడు,ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్, హౌసింగ్ శాఖ ఏఈ ప్రియాంక, ఎంపీఓ ఆంజనేయ రెడ్డి, హౌసింగ్ శాఖ ఏఈ ప్రియాంక, డా.రాధిక, ఎంపిహెచ్ ఈఓ శేఖర్, పీహెచ్ఎన్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు..



కొండేరులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## నెట్టెంపాడు భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి : జిల్లా కలెక్టర్

**గద్వాల టౌన్ జూలై 26, ప్రభాతవార్త:** జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పెండింగ్ ఆయకట్టు భూ సేకరణ పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కుడి కాలువ) కు సంబంధించి భూసేకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే రైతులకు నోటీసులు అందజేయడం జరిగినందున, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద 99/బి, 100 ప్యాకేజీ కింద మంజూరైన చెక్కులను అందజేసేసి భూములను వెంటనే స్వాధీనం చేసుకొని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయలతో పనులను వేగవతంగా చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ ‍మ్మ నారాయణ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివా సరావు, ఇరిగేషన్ శాఖ డి ఈ, ఏ ఈ లు, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ధరూర్ తహసిల్దార్ నరేందర్



సమీక్ష సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## బిజెపిని వీడిన ప్రతి కార్యకర్త తిరిగి పార్టీలోకి రండి

**● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్‌రావు**

**నారాయణపేట టౌన్, జూలై 26 ప్రభాతవార్త :** ప్రజలను మోసం చేయడం అభివృద్ధి గాలికి వదిలేసి రాజకీయాలు చేయడం కాంగ్రెస్ పార్టీ నైజమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని మెట్రో ఫంక్షన్ హాల్లో జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి పార్లమెంటు సభ్యురాలు డీకేఅరుణ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు హాజరై మాట్లాడుతూ రాష్ట్రానికి లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి తన సొంత జిల్లా పాలమూరుకు ఎంత ఖర్చు చేశారు జవాబు చెప్పాలి అన్నారు. మండలిలో తన గొంతు వినిపించానని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి పార్టీని వీడి ఇతర పార్టీలకు వెళ్లిన వారు తిరిగి బిజెపి పార్టీలోకి రావాలని కోరారు. పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ మాట్లాడుతూనారాయణపేట టౌన్‌లో ఆస్పత్రి వైద్య సేవలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.జీవో 69భూ బాధితులకు కోడంగల్ నియోజకవర్గంలోఎంత నష్టపరిహారంఇస్తున్నారో నారాయణ పేటలో కూడానష్టపరిహారం అంతే ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలంటే బిజెపి ప్రభుత్వం రావాల్సిందే అన్నారు. నారాయణపేట సింగారంచౌరస్తాలో ఉన్న పెట్రోల్ బంకుకు కేంద్రం నిధులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో సత్యయాదవ్,నాగురావునామాజీ, రతంగ్ పాండురెడ్డి, పవన్ కుమార్,బంగ్లాలక్ష్మికాంత్,కొండయ్య, పేటమండల అధ్యక్షురాలు జ్యోతి, సాయిబన్న, పోషల్ వినోద్, నందు నామాజీ, శ్రీనివాస్‌తో పాటు ఆయామండలాల పార్టీమండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్‌రావు

## సమిష్టిగా విజయవంతం చేద్దాం

**- బాదేపల్లి బాలుర జెడ్పిహైస్కూల్ శతాబ్ది ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బి.రవిశంకర్**



మాట్లాడుతున్న రవిశంకర్

**జడ్చర్ల టౌన్,జూలై26,ప్రభాతవార్త:** బాదేపల్లి బాలుర జెడ్పి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను సమిష్టిగా విజయవంతం చేద్దామని ఉత్సవ కమిటి అధ్యక్షుడు బి.రవిశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వి. కృష్ణలు పిలుపునిచ్చారు. శనివారం హైస్కూల్లో ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నవంబర్ నెల చివరివారంలో జరిగే మూడురోజుల ఉత్సవాలను జయప్రదం చేసేందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ ఉత్సవాల్లో పూర్తి భాగస్వామ్యం కావాలని కోరారు. ఉత్సవాలకు సంబంధించి కార్యక్రమాల నిర్వహణ, హైస్కూల్లో అత్యవసరంగా కావాల్సిన వసతుల గూర్చి తెలియజేయాలని ఉపాధ్యాయులను కోరారు.స్పందించిన ఉపాధ్యాయులు హైస్కూల్లకు అత్యవసరంగా బాయిలెట్స్, విద్యార్థులకు డైనింగ్ హాల్ నిర్మించాలని ఉపాధ్యాయులు వివరించారు. ఉత్సవాల నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు. శతాబ్ది ఉత్సవాలలో భాగస్వామ్యం కావటం మనందరి అదృష్టమన్నారు. ఉత్సవాలు చిరస్థాయిగానిలిచిపోయిభావితరాలకు స్ఫూర్తినిచ్చేలా చేద్దామన్నారు. టాయిలెట్స్, డైనింగ్ హాల్ నిర్మాణాలకోసం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మంజూరి చేయించుకుందామని నిర్ణయించారు. సమావేశం అనంతరం ఉత్సవ కమిటి అధ్యక్షుడు రవిశంకర్‌ను ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. ప్రదానోపాధ్యాయురాలుచంద్రకళ, స్టాఫ్ సెక్రటరి గోపాల్, యుగంధర్రెడ్డి, శంకర్,శశిరేఖ, భాగ్యతోపాటు ఉపాధ్యాయబృందం, శతాబ్ది ఉత్స కమిటి ఉపాధ్యక్షులు సయ్యద్రహీం, జీనురాల సత్యం, ఆర్గనైజింగ్ కార్యదర్శి కంచుకోట ఆనంద్‌లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

**మద్దూర్, జూలై 26 ప్రభాతవార్త:** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని మద్దూర్ ప్రభుత్వ దవాఖాన డా. శ్రీలత మండల ప్రజలను కోరారు. గత నాలుగు రోజుల నుంచి వర్షాలు పడుతుండడంతో నీళ్ల కలుషితమయ్యే అవకాశాలు ఉన్నందువలన ప్రతి ఒక్కరు మంచినీళ్లను వేడి చేసుకుని చల్లగా అయిన తర్వాత మంచినీళ్లు తాగాలని డాక్టర్ తెలిపారు. ఇళ్లల్లో పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకుంటే ఈగలు దోమలు ఎటువంటివి ఉండవని ఆమె తెలియజేశారు. సాయంత్రం సమయంలో దోమలు ఇళ్లల్లోకి రాకుండా తలుపులు మూసుకోవాలని అని అన్నారు.

## పంటలకు తగు మోతాదులో యూరియాను వేసుకోవాలి

**● అచ్చంపేట ఎడిఏ చంద్రశేఖర్**

**లింగాల, జూలై 26 ప్రభాతవార్త:** సరిపడు యూరియా రైతులకు అందుబాటులో ఉందని, ఎవ్వరు ఆందోళన చెందకుండా సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట ఎడిఏ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలోని యూరియా నిల్వలను మండల వ్యవసాయాధికారి అనిల్‌తో కలిసి తనిఖీ చేశారు. అనంతరం అచ్చంపేట ఎడిఏ చంద్రశేఖర్ మాట్లాడారు. ఈసందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలోని 60 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అదేవిధంగా మండలంలోని ప్రైవేటు డీలర్ల వద్ద 50 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని తెలిపారు. ప్రస్తుతం పడుతున్న వర్షాలకు పంటలకు అధిక మోతాదులో కాకుండా సరిపడు యూరియాను వేసుకోవాలనికోరారు. ఈ తనిఖీలో వ్యవసాయాధికారి అనిల్,సీఈఓ పాండు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## మరికల్ బస్టాండ్‌లో వరినాటుతో బిఆర్ఎస్ నిరసన

**నారాయణపేట ప్రతినిధి, జూలై26 ప్రభాతవార్త;** జిల్లాలో మరికల్ బస్టాండ్ అధ్వానంగా మారడంతో శనివారం బిఆర్ఎస్ పార్టీ నేతలు బస్టాండ్ ఆవరణలో వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మరికల్ బస్టాండ్‌ను అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణాలకు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని అన్నారు. ప్రతి రోజు వంద బస్సులు వేల ప్రయాణికులు వస్తుంటారు అలాంటి బస్టాండ్ ఆవరణంలో ఏర్పడిన గుంతల్లో వరినాట్లు వేసినిరసన వ్యక్తం చేశామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు మేలుకొని గుంతలను పూడ్చి సీసీ రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బస్ స్టాండ్ మరమ్మతులకు రూ.1.70 కోట్లను మంజూరు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి వై.కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రవికుమార్ యాదవ్ మాజీ ఎంపిటిసి ఎస్.శ్రీనివాసులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు మతిన్, మాజీ సర్పంచ్ జి.జగదీశ్వర్, వీర బసంత్ కుమార్, హుస్సేన్, రవి గౌడ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

చక్కగా సమాధానాలు ఇవ్వడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఐఐటి ప్రవేశ పరీక్షల్లో సమస్యలు సులువుగా, త్వరగా సమాధానం ఎలా చేయాలో మెళుకువలు నేర్పించారు. ఈ సారి అత్యధిక విద్యార్థులు ఐఐటి ఎన్ఐటిలలో సీట్లు సంపాదించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## జూరాలకు పోటెత్తిన వరద

(మొదటి పేజీ తరువాయి)

రెండు గేట్లు10అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులకుగానూ 882.40అడుగులకు చేరగా, 215.8070 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 201.1205 టీఎంసీలకు చేరింది. పవర్‌హౌజ్‌కు 66244క్యూసెక్కులు విడుదల చేయగా కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాల వద్ద విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.

## కాంగ్రెస్ పాలనలో పైరవీలకు తావులేదు

(మొదటి పేజీ తరువాయి)

2329 కార్డులలో కొత్తగా కుటుంబ సభ్యుల్ని చేర్చిన కార్డులను ఎమ్మెల్యే జీఎంఆర్‌పంపిణీ చేశారు.ఇదేవధంగా 45మంది అర్హులైన లబ్ధిదారు లకు కల్యాణలక్ష్మి,షాదీముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల్ని ఎమ్మెల్యే జీఎంఆర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకరచారి,డీటీ గీత,మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్‌లతో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డిశ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందడి నర్సింహ్మారెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకుల పాటి భూపతిరెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్ కుమార్‌గౌడ్,మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పద్మమ్మ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి మొల్గర నర్సింహులుతో పాటు నాయకులు అన్వర్‌పాష,తమన్నగౌడ్,కెంద్యాల రాజేశ్వర్, పవన్, శివరాములు,లాలూ నాయక్,కొండన్న,రాంరెడ్డి, వెంకటేష్, ఎర్రవాపునర్సింహులు,కిట్టురెడ్డి,టీవీ రెడ్డి,రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రెయిన్‌కోర్టులు పంపిణీ

**జడ్చర్ల, జూలై26, ప్రభాతవార్త:** వర్షాకాలం దృష్ట్యా కార్మికులు తడవకుండా, వ్యాధుల బారిన పడకుండా ఉండాలని ఉద్దేశంతోని జడ్చర్లలోమున్సిపల్ కార్మికులకు శనివారంరెయిన్ కోర్టులు, గ్లౌజులు పంపిణీ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక, మున్సిపల్ కమిషనర్ జి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కార్మికులకు రెయిన్‌కోర్టులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కుమ్మరి రాజు, చైతన్య చౌహాన్, కోట్ల ప్రశాంత్ రెడ్డి,శశికిరణ్,జ్యోతి కృష్ణారెడ్డి, రహీం, నరేష్ శానిటేషన్ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోక్సో చట్టంపై అవగాహన

**బిజినేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:** అసాంఘిక కార్యక్రమాలు, ముఖ్యంగా పిల్లలపై లైంగిక వేధింపుల నివారణకు ఫోక్సో చట్టం ఎంతో అవసరం అని ఎస్ఐ కె. శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలురఉన్నత పాఠశాలలో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఫోక్సో చట్టం పిల్లల హక్కులను కాపాడుతూ,వారిని లైంగిక వేధింపుల నుండి రక్షిస్తుంది అన్నారు. ఈ చట్టం గురించి అవగాహన కల్పించడం ద్వారా, పిల్లల సురక్షితంగా ఉండేలా చూడవచ్చు అని తెలిపారు. మహిళలు, పిల్లలను ఎవరైనా, ఏ విధంగానైనా ఇబ్బంది పెట్టినా పోలీసులని నిర్భయంగా సంప్రదించాలని సూచించారు. బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని మహిళలపై, పిల్లలపై అసభ్యకరంగాప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోక్సో చట్టం, మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.ప్రతి పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల అసాంఘిక కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అరికట్టవచ్చున్నారు. సమావేశంలో ఎంఈఓ రఘునందన్ శర్మ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## శాసనపల్లిలో మెగా హెల్త్ క్యాంప్

**నారాయణ పేట,జూలై 26 ప్రభాతవార్త:** నారాయణపేట మండలం పరిధిలోని శాసనపల్లి గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు తమ ఆరోగ్యం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని డాక్టర్లు చందన, శిరీష, మంజుద్ సూచించారు. నర్సిములు,అశోక్ ఎల్‌టి దశరథ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వారు కోరారు. శాసనపల్లి గ్రామంలో టీబీ, ఛాయా వంటి వ్యాధుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలియజేశారు ఎవరికైనా ఎలాంటి ఆరోగ్య సందేహాలు ఉన్నా, తక్షణమే ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని స్పష్టం చేశారు.

## నూతన మీసేవ ఏర్పాటుకై దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట ప్రతినిధి, జూలై26 ప్రభాతవార్త:** కోస్గి మండలము బిజ్జరం గ్రామములో మీ సేవ కేంద్రము నెలకొల్పుటకు ఆసక్తి మరియు విద్యార్హతలు కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరుతూ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు, దరఖాస్తు ఫారంతో నారాయణ పేట కలెక్టర్ కార్యాలయములో స్వయంగా హాజరై ధృవ పత్రములతో సమర్పించాలన్నారు. నేడు నాల్గవ శనివారము బ్యాంక్ సెలవు రేపు ఆదివారము ప్రభుత్వ సెలవు ఉన్నందున దరఖాస్తూదారులుదరఖాస్తూ చేయుటకు సోమవారం వరకు పొడిగించనున్నట్లు తెలియజేశారు.

## ఖరీఫ్ సీజన్‌కు తగినంత యూరియా

**బిజినేపల్లి, జూలై26 ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ కోసం తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ యశ్వంతరావు తెలిపారు.సహకార సంఘంలో శనివారం యూరియా నిల్వలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో యూరియా కొరత ఉన్నట్లు వస్తున్న వార్తలను వ్యవసాయ అధికారులు ఖండించారు. రైతులు అవసరమైన మేరకు యూరియాను కొనుగోలు చేసుకోవచ్చని, ఎలాంటిఇబ్బంది ఉండదనిఅధికారులు హామీ ఇచ్చారు.ప్రభుత్వం రైతులకు సరిపడ యూరియాను అందుబాటులో ఉంచేందుకు చర్యలుతీసుకుంటుందని అధికారులు తెలిపారు.యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ప్రస్తుతం వరి నారుమడి దశలో ఉంది కాబట్టి ప్రస్తుతానికి సరిపడా యూరియా మాత్రమే తీసుకోవాల్సిందిగా రైతులను కోరారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ అధికారులు తెలిపారు. మండలంలో దాదాపు 70 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ అధికారులు వెల్లడించారు. యూరియాను అధికంగా వాడటం వల్ల భూమి దెబ్బతిని,వాయు కాలుష్యం, నీటి కాలుష్యం జరిగి, ఆరోగ్య సమస్యలతో పాటు,ముందు ముందు పంట దిగుబడులు కూడా తగ్గే అవకాశం ఉంటుంది.కావున యూరియానుతక్కువ మోతాదులో పంటలకు ఉపయోగించాలని కోరారు.డీఏవో వెంటమండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్,పిఏసిఎస్‌గోదాంఇంఛార్జి రవికుమార్ తదితరులున్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ కమిషనర్‌కు వినతి


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**ఆత్మకూర్‌జూలై26, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో పేరుకుపోయిన టువంటి ప్రజా సమస్యల పరిష్కరించాలంటూ సిపిఐ ఎంఎల్ మాస్లైన్ పార్టీ ఆధ్వర్యంలో శని వారం రోజు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలోని 10 వార్డులలో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అంతర్గత రహదారుల కూడా అధ్వానంగా మారడంతో వాహనదారులు తీవ్రైకతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ప్రస్తుత వర్షాకాలం సీజన్లో అంటూ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో మున్సిపల్ సిబ్బంది చేత డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు, అంతేకాకుండా మున్సిపల్ పట్టణంలో కూడా ఉపాధి హామీ పథకం పనులు అమలు చేసే విధంగా ఉన్నతాధికారులకు నివేదికలు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు, కొత్తకోట రామ్ నగర్ రోడ్డు కిడ్నీపాటి వర్షాలకే బృతమయంగా మారి పాదచారులకు సైతం ఇబ్బందిగా మారుతున్న విషయాన్ని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన చర్యలు చేపట్టడం లేదని ఇప్పటికైనా స్పందించి తక్షణమే ప్రజా సమస్యల పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు, పట్టణంలో అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు కేటాయించి తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు భగవంతు రాములు తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల ఆసుపత్రిని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

**ఉప్పునుంతల, జూలై 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల 30 పడకల హాస్పిటల్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.తారసింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు అందించిన గదులు, ల్యాబ్, వ్యాక్సిన్ భద్రపరుచు గదులను పరిశీలించారు. అనంతరం స్థానిక వైద్యాధికారిణి డా. స్వప్న, సిబ్బందితో కొంతసేపు మాట్లాడారు. వా నాకాలంలో సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుందని, ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి ఆయన సూచించారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, సమయపాలన పాటించాలని సూచించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. తారాసింగ్‌తో పాటు డా. స్వప్న, ఫార్మసిస్ట్ కుమార చారి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వీకెండ్ రిక్రియేషన్


వీకెండ్ కార్యక్రమంలో విద్యార్థులతో డిఐఈఓ

**వనపర్తి, జూలై 26 ప్రభాతవార్త :** వీకెండ్ రిక్రియేషన్ లో భాగంగా వారంలో ఒక గంట విద్యార్థుల రిక్రియేషన్ కొరకు వివిధ ఆటలు ఆడిపించడం జరుగుతుంది. జిల్లాలోని 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రతీ శనివారం 3 గం.ల నుండి 4 గం.ల వరకు విద్యార్థులు వివిధ ఆటలు, ఇతర కార్యక్రమాలతో వినోదం పొందుతున్నారు. ఆటల ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పొంది విద్యార్థులు ఉత్సాహంగా, చురుకుగా ఉంటారు. విద్యార్థులకుఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉంటారు. ఆటల వల్ల నాయకత్వ లక్షణాలు కూడా మెరుగౌతాయి. వీకెండ్ రిక్రియేషన్‌లో భాగంగా ఈ రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలల కొత్తకోటను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి, వారు ఆడే ఆటలు పరిశీలించారు. ప్రతీ శనివారం విద్యార్థులు వీకెండ్‌ను బాగా ఎంజాయ్ చేస్తున్నట్లు డీఐఈఓ తెలిపారు.

## ఘనంగా ముగిసిన భజన సప్తాహం



**మల్దకల జూలై 26, ప్రభాతవార్త:** ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత శనివారం నుండి నిర్వహించిన భజన సప్తాహం శనివారంతో ఘనంగా ముగిసింది. జోగులాంబ గద్వాల జిల్లాలోని పలు గ్రామాల భజన మండలి భక్తులు పాల్గొని దైవ నామ సంకీర్తనలు ఆలపించి సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ పలువురు స్వామివారి సేవలో తరించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం కృష్ణా నది జలాలతో పాదయాత్ర ద్వారా మల్దకల్ గ్రామానికి చేరుకున్న వాల్మీకి పూజారులు అర్చకులు దేవత విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీతిమ్మప్పస్వామి దేవాలయంలో మూల విరాట్యుతోపాటు గోవిందరాజస్వామి ఆంజనేయ స్వామి శివాలయంలో అభిషేకం నిర్వహించి మంగళ నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి పట్వారి అరవిందరావు మధుసూదనాచారి గ్రామస్తులు భక్తులు భజన మండలి సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భజన మండలి సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సప్తాహ భజనకుసహకరించిన భజనమండలి సభ్యులు అన్నదాన దాతలు గ్రామస్తులు భక్తులకు దేవాలయ సిబ్బందికి ఆలయ సిబ్బందికి యోగేశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి హార్మోనిస్ట్ పచర్ల రాఘవేంద్ర చారి కి చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సప్తహభజన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నల్లారెడ్డి పెద్దొడ్డి, రెండవ రోజుఐజ బోజ్జయ్య, మూడవరోజు రాముడు ఆరగిద్ద, 5వ రోజు మంగలి మల్దకల్ మల్దకల్, ఆరవ రోజుసిద్దు నర్సింలు అండ్ బ్రదర్స్ మల్దకల్, అలాగే చివరి రోజు బి.ఎన్. నర్సింలు శేషంపల్లి గ్రామం వాస్తవ్యులు అన్నదానం నిర్వహించారు.

## ఘనంగా న్యాయ కళాశాల వార్షిక దినోత్సవం


హైకోర్టు జడ్జి జస్టిస్ టి. మాధవి దేవికి పూల మొక్కతో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

**వనపర్తి, జూలై 26 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలోని ఎస్‌డియం న్యాయ కళాశాల వార్షిక దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ టి. మాధవి దేవి, పూలమొక్కతో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం వనపర్తి జిల్లాలో ఉన్న ఎస్‌డియం న్యాయ కళాశాల వార్షిక దినోత్సవ వేడుకలు నిర్వహిస్తుండగా ఈ వేడుకలకు తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ టి.మాధవి దేవి ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు వనపర్తి జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైకోర్టు జడ్జిని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో స్వాగతం పలికారు. వనపర్తి జిల్లా న్యాయస్థానం నుండి సీనియర్ సివిల్ జడ్జి కమ్ సెక్రెటరీ వి. రజనీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి. కళార్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కవిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్, కౌన్సిల్ సభ్యులు, ఆర్డీఓ సుబ్రమణ్యం సైతం స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## రైతులకు న్యాయమైన పరిహారం ఇచ్చేదాకా ఉద్యమం ఆగదు

**ఊట్కూర్, జూలై 26 ప్రభాతవార్త :** భూ నిర్వాసితుల సంఘం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఊట్కూర్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి. వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నరంపేట్ కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలని నిర్వాసితులకు న్యాయం చేయకుండా ప్రాజెక్టు పనులు చేపట్టారాని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 14 లక్షల పరిహారం రైతులకు ఆమోదయోగ్యం కాదని ముఖ్యమంత్రి, తాను స్వయంగా ప్రకటించిన పరిహారం కూడా ప్రకటించకపోవడం విచారకరమని గత 14 రోజులుగా అనేక రూపాల్లో నిరసన చేస్తున్న నిర్లక్ష్యం వహించడం సరైన పద్ధతి కాదని రైతాంగం ముఖ్యమంత్రి నిర్ణయం కోసం ఎదురుచూస్తూ ఉన్నారని తక్షణమే వాస్తవ పరిహార నిర్ధారణ కొరకు ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని బట్టి కమిషన్ నిర్ధారించిన బేసిక్ ధరకు 2013 చట్టాన్నిఅన్వయించాలని కోరారు. ఈ పికెటింగ్‌లో ధర్మరాజు, మాట్లాడుతూ జిల్లా మంత్రులు, శాసన సభ్యులు ముఖ్యమంత్రినిఒప్పించి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. 2013 భూసేకరణ చట్టాన్ని తప్పుగా అన్వయిస్తున్న జిల్లా అధికారులు తమ పద్ధతిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మాకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎంపిటిసి హనుమంతు, మాట్లాడుతూ రైతుల పోరాటానికి మా మద్దతు ఉంటుందని ప్రభుత్వాన్ని రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మేము మంత్రి, ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేయుటకు ప్రయత్నిస్తామని చెప్పారు. మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు నారాయణరెడ్డి, బాల్‌రెడ్డి, నిర్వాసితుల కమిటీ నాయకుడురఘుగౌడ్, కోరం మహేష్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

◆ వీసీలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రవి




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రవి, పాల్గొన్న కలెక్టర్, జిల్లా అధికారులు

**గద్వాల టౌన్ జూలై 26, ప్రభాతవార్త:** జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.రవి, ఐఏఎస్ సూచించారు. శనివారం జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుస్తున్నందుకు జిల్లాలో చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది ప్రమాదాలు జరగకుండా గమనిస్తూ ఉండాలన్నారు. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులవద్ద ప్రజలు వెళ్లకుండాదారి మళ్ళించాలని అందుకు ఫ్లెక్సీ, బ్యారికెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, త్రాగు నీరు కలుషితం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ స్పందిస్తూ, జిల్లాలో మామూలు సాధారణ వర్షపాతం నమోదైనదని, ప్రమాదకరమైన పరిస్థితులు లేవని తెలిపారు. అయినప్పటికిని జిల్లాలోని అన్ని మండలాలలో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న పాత గృహాలు, పాఠశాలలు, కళాశాలలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరమ్మతులను ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖఇంజనీరింగ్ అధికారులు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. కృష్ణ, తుంగభద్ర పరివాహక ప్రాంతాలలో నీటిప్రవాహాన్ని ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లీకేజీలను సరి చేయడంతో పాటు క్లోరినేషన్ చేయడం జరుగు తుందని, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఫ్రైడే ఫ్రైడేగా నిర్వహిస్తూ, మురికి కాల్వలను పరిశుభ్రం చేయడం జరుగుతుందని, రోడ్లపై మురికి నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు. డెంగు మలేరియా చికెన్ గునియా లాంటి వ్యాధులు ప్రబలకుండ అన్ని తక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఆసుపత్రులను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రైతులకుఎలాంటి ఇబ్బంది లేదనివారికి అవసరమైన యూరియా, ఫర్టిలైజర్ లను అందుబాటులో ఉంచమని తెలిపారు. ప్రస్తుతము జిల్లాలో 5వేల మెట్రిక్ టన్నుల యూరియాఅందుబాటులో ఉందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని జిల్లాలో ఇప్పటికే 6052 కొత్త కార్డులు మంజూరు చేసి గ్రామ సభలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులలో దాదాపు 29 వేల మంది పేర్లను కొత్తగా నమోదు చేయడంజరిగిందన్నారు. పోలీసుశాఖ కూడా అన్ని విధాలు గా అప్రమత్తంగా ఉందని, సాధారణ వర్షపాతం నమోదు అయినందున ఇక్కడ ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్షీ నారాయణ, నర్సింగరావు, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బి ఈఈ ప్రగతి, జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, పౌరసరఫరాల అధికారి స్వామికుమార్, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్‌భాష, డి.ఎస్.పి. మొగులయ్య,

## స్థానిక ఎన్నికల్లో సమన్వయంతో పని చేస్తే విజయం మనదే

■ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ■ మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**అమరచింత జూలై 26, ప్రభాతవార్త:** వచ్చే స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తే గ్రామాలలో గులాబీ జెండా ఎగరవేస్తామని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ మినీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మండల టిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మక్తల్ మాజీ ఎమ్మెల్యే, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఆరు గ్యారెంటీలు హామీలు ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడంలో వైఫల్యం చెందిందని అలాగే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆయన అన్నారు. మక్తల్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ హాయంలో జరిగిన అభివృద్ధి కనబడుతుందని నియోజక వర్గానికిమంత్రి అయినా అభివృద్ధి ఎక్కడకనబడడం లేదని ఆయన అన్నారు. బీమా ప్రాజెక్టు నుండి కోస్గి కొడంగల్ కు ఎలాంటి అనుమతులు పొందకుండా సాగునీరు తీసుకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. బీమా ప్రాజెక్టు నుండి సాగునీరు తీసుకువెళితే ఆత్మకూర్, అమరచింత, నర్వ మండలాల రైతులకు ఇబ్బంది కలుగుతుందని ఆయన అన్నారు. బీమా ప్రాజెక్టు నుండి అక్రమంగా సాగు నీరు తీసుకెళ్తే టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తానని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి పదవులు అనుభవించి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి భవిష్యత్తు ఉండదని టిఆర్ఎస్ పార్టీని నమ్ముకొని ఉన్న కార్యకర్తలకే స్థానిక ఎన్నికల్లో అవకాశం ఇస్తామని ఆయన తెలిపారు. అలాగే నియోజకవర్గంలో టిఆర్ఎస్ నాయకులు పై అక్రమ కేసులు నమోదు చేస్తే సహించేదే లేదని కార్యకర్తలకు ఆపద వచ్చినఅండగా ఉంటానని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్, ఆత్మకూరు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ అమరచింత పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్, ఆత్మకూరు మాజీ మార్కెట్ చైర్మన్, ఎస్ ఏ రాజు, టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, మరేడి నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, రాజేందర్ సింగ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగభూషణం గౌడ్, జింక రవి, చిన్న బాలరాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ, మాజీ కౌన్సిలర్, బిఎస్ రాజకుమార్, మాజీ సర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్‌రెడ్డి, టిఆర్ఎస్‌నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు


హుండీ లెక్కింపు చేస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, జూలై26 ప్రభాతవార్త:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, తిరుమల వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలువబడుతున్న శ్రీకురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు శనివారం నిర్వహించారు. శ్రీకురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చే భక్తజనం కానుకలరూపేనా హుండీలో వేసిన నగదును దేవస్థానం చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ఈవో మదనేశ్వర్‌రెడ్డి, దేవస్థాన పరిశీలకులు శ్రీనివాస్ సమక్షంలో లెక్కించగా రూ. 7లక్షల 56వేల 493ల ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలోపాలకమండలి సభ్యులు భాస్కరాచారి, శేఖర్, భారతమ్మ, నాగరాజు, బాదం వెంకటేశ్వర్లు, రాములు, కమలాకర్, ఆలయ అర్చకులు వెంకటయ్య, సత్యనారాయణ, అనంత విజయ్, వివిధ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఆంజనేయ కరుణించవయ్యా..

వైభవంగా ఆంజనేయ స్వామికి పవిత్ర జలాలతో అభిషేకం

**చిన్న చింతకుంట, జూలై26 ప్రభాతవార్త:** శ్రావణ తొలి శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో శ్రీ ఆంజనేయ స్వామికి పవిత్ర జలాలతో అభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే శ్రీఆంజనేయ స్వామి దేవాలయం నుంచి భజన పరులు, భక్తులు భక్తి కీర్తనలతో ఊరేగింపుగా గ్రామ సమీపంలోని ఆంజనేయస్వామి బావి దగ్గర పవిత్ర జలాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అక్కడి నుంచి కొత్త మట్టికుండలో పవిత్ర జలాలను తలపై ఉంచుకొని భజన కీర్తనలు ,గోవింద నామస్మరణలతో శోభయాత్ర పురవీధుల గుండా కొనసాగింది. అడుగడుగునా మహిళా భక్తులు పవిత్ర జలాలకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి శ్రీఆంజనేయస్వామి దేవాలయానికి పవిత్ర జలాలను చేర్చారు. శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహానికి పవిత్ర జలాలతో అభిషేకాన్ని వేద పండితులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన సాకలి చంద్రశేఖర్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, భజనపరులు, భక్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.


పవిత్ర జలాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

## గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలి

■ మండల సాధన సమితి నేత వెంకట్రాంరెడ్డి

**కోయిలకొండ, జూలై26 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల లోపు గార్లపాడు గ్రామాన్నినూతన మండలంగా వెంటనే ప్రకటించాలని మండల సాధన సమితి నాయకుడు వెంకట్ రామ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో గార్లపాడు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తామని నేతలు హామీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గార్లపాడు చుట్టూ గ్రామాల ప్రజలు గార్లపాడు గ్రామాన్నిమండల కేంద్రంగా ఏర్పాటు చేయాల్సిందేనని బలంగా కోరుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకుగార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించి ప్రజల కోరికను తీర్చాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెంపర్ణికరెడ్డి గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేస్తుందనే నమ్మకం ఇక్కడి ప్రజలకు ఉందన్నారు. కార్యక్రమంలో మండల సాధన సమితి నేతలు కృష్ణ యాదవ్, నారాయణ, బుచ్చన్న యాదవ్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు


ఉప్పునుంతల హైస్కూల్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**ఉప్పునుంతల, జూలై 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారంఆర్‌బిఎస్‌కె చెందిన వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వైద్య సేవ నిమిత్తం వారిని అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో 200మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలకు వైద్యులు డా. మంగ, డా. మహేశ్వర్, ఫార్మసిస్టు రాజా, ఏఎన్‌ఎం రేణమ్మ, జిల్లా గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘంఅధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోటార్ వైండింగ్ షాపులో చోరీ

**మల్దకల్ జూలై 26, ప్రభాతవార్త:** మల్దకల్ మండల కేంద్రంలో బస్టాండు మోటార్ వైండింగ్ రంగప్ప వర్క్ షాప్ లో దాదాపు నగదు ఒక లక్ష 50 వేలు వైరు మోటర్లు మొత్తం కలిపి దాదాపుగా ఐదు లక్షల విలువ గల సామాగ్రీ దొంగతనం జరిగినట్టు తెలుస్తోంది. మల్దకల్ ఏఎస్ఐ ఈశ్వరయ్య షాపును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తొందరగా దొంగలు పట్టుకుంటామని తెలిపారు.

## వసతులు లేని ప్రైవేటు పాఠశాలలకు నోటీసులు ఇస్తాం

■ ఎంఈఓ నాగ్యనాయక్

**నవాబుపేట, జూలై 26 ప్రభాతవార్త:** కనీస వసతులు లేకుండా ప్రైవేటు పాఠశాల కొనసాగిస్తూవాటి అక్రమాల్ని గుర్తిస్తూవచ్చిన వార్తకథనంపై మండల విద్యాధికారి నాగ్యనాయక్ స్పందిస్తూ ప్రైవేట్ పాఠశాలల పై పర్యవేక్షణ జరిపి నాణ్యత ప్రభుత్వ ప్రమాణాలు కనీస వసతులు కల్పించని పాఠశాలలపై చర్యలు తీసుకొని నోటీసులు జారీ చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంతకు ముందు ఉన్న అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతో అనుమతులు ఇచ్చి వాటిని అలాగే కొనసాగిస్తున్నారని ఇంతవరకు పాఠశాల రిజిస్ట్రేషన్ రెన్యువల్‌కు రాకపోవడంతో ఇష్టా రాజ్యంగా పాఠశాలలు నడుపుతున్నారని వెంటనే అలాంటి పాఠశాలలపై ప్రభుత్వనిబంధనలకు విరుద్ధంగానడుస్తున్న పాఠశాలకు నోటీసులు అందించి మూయించే చర్యలు తీసుకుంటామని అన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య:** విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులతో కూడిన నాణ్యమైన విద్య ఇంగ్లీష్ మీడియం కూడా అందుబాటులో ఉందని ప్రభుత్వ బడుల్లో చదివిన విద్యార్థులే జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలుస్తున్నారని, గడిచిన ఎస్ఎస్‌సి జిల్లా స్థాయిలో టాపర్ గా నిలిచిన కొల్లూరు విద్యార్థిని గుర్తు చేశారు. అవగాహన లేని ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల మాయ మాటల్లో పడి తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు నాశనం చేసుకోకూడదని ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విషయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు చాలా శ్రద్ధ వహిస్తూ బోధన చేస్తున్నారని మధ్యాహ్నం భోజనం కూడా పోషక విలువలతో కూడిన భోజనాన్ని అందిస్తున్నారని నోటు పుస్తకాలు టెక్స్ట్ బుక్కులు, స్కూల్ యూనిఫాం అన్ని ప్రభుత్వమే అందిస్తుందని శిక్షణ పొందిన ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసిస్తారని అన్నారు. తల్లిదండ్రులు గమనించి ప్రైవేట్ పాఠశాలలకు మొగ్గు చూపద్దని ఈ సందర్భంగా వారు విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించారు.

## అంగన్వాడిలో ప్లేట్ల పంపిణీ, అన్నప్రాసన కార్యక్రమం

**శ్రీరంగాపూర్, జూలై 26 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని తాటిపాముల యుపిఎస్ పాఠశాల ఆవరణంలోని అంగన్వాడి 2 వ సెంటర్‌లో శనివారం చిన్నారులు కృత్తిక, శరణ్య అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రాజేశ్వరి అంగన్‌వాడిలో ఇచ్చే బాలామృతం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన అంకే కురుమన్న అంగన్‌వాడిడి చిన్నారులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఉమామహేశ్వర్ రెడ్డి, ఏఎన్ఎం వెంకట నరసమ్మ, పాఠశాల హెచ్ఎం రామచంద్రయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, తిమ్మప్ప, కురుమన్న, అంగన్‌వాడి టీచర్ రాజేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు శివలీల, మంజుల, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం కరపత్రాలు విడుదల

**నారాయణ పేట్ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :** ఈ నెల 30న లయన్స్‌క్లబ్ ఆఫ్ నారాయణ్ పేట్ యశోద కేర్ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో పాత గంజ్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. శనివారం శిబిరానికి సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ డిస్టిక్ పాస్ట్‌గవర్నర్ హరినారాయణ్ బట్టడ్ కోర్యారు .అనంతరం ఆయన మాట్లాడుతూ శాస్త్రచికిత్స నిపుణులు రాజ్ కుమార్ మంచల, స్త్రీల ఆరోగ్య నిపుణురాలు ప్రీతి రెడ్డి పర్యవేక్షణలో శాస్త్ర చికిత్స స్త్రీ వైద్యానికి సంబంధించిన వారికి ఉచితంగా చికిత్స సలహాలతో పాటు రక్త పరీక్షలు, డయాగ్నోస్టిక్ పరీక్షలతో పాటుఆల్ట్రాసౌండ్ స్కాన్‌శాస్త్ర చికిత్సకు అవసరమయ్యే స్కానింగ్‌లు ఉచితంగా చేసి మందులు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి సాయినాథ్, జనార్దన్, సదానంద్ చారి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శనైశ్చరస్వామికి అభిషేక పూజలు


శనైశ్చరస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**బిజినపల్లి, జూలై 26 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలో శనేశ్వర స్వామికి ఇలా తైల అభిషేక పూజలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేషపుణ్యఫలితం దక్కుతుందని ప్రధాన అర్చకులు గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి అన్నారు. గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి భక్తులచే సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా పూజలు చేయించారు. కార్యక్రమంలో ఆలయఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్‌రావు, కమిటీసభ్యులు కేంచేరాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య, వీరశేఖర్, శ్రీకాంత్‌రెడ్డి, ఆలయ అర్చకులుగవ్వమఠం శాంతి కుమార్, ఉమ మహేశ్వర్, సిబ్బంది గోపాల్‌రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలిన మున్సిపల్ కార్మికులు

**నారాయణపేట టౌన్, జూలై26 ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ శనివారం హైదరాబాదులోని సిడిఎమ్ఏ కార్యాలయం ధర్నాకు శనివారం నారాయణపేట మున్సిపల్ కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ నాయకులు కె.సాయిలు మాట్లాడుతూ పీఆర్సీలో నిర్ణయించిన బేసిక్ పేని కనీస వేతనం నిర్ణయించాల్సి ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం జీఓ నంబర్ 60 తెచ్చి మున్సిపల్ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలు తప్పవన్నారు. ధర్నాకు వెళ్లిన వారిలో మున్సిపల్ యూనియన్ నాయకులు గోపి, బుగ్గప్ప, గోవిందు, శ్రీకాంత్ ఉన్నారు.

## జోగుళాంబ ఆలయాలను దర్శించుకున్న డిఐజీ

**మానవపాడు, జూలై 26 ప్రభాతవార్త:** దక్షిణ కాశీ అలంపూర్ క్షేత్ర ఆలయాలను తెలంగాణ రాష్ట్ర డిఐజి లాల్ శంకర్ చౌహాన్ ,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి, జోగుళాంబ అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పలికారు. వీరి వెంట సిఐ రవిబాబు, ఎస్సై వెంకటస్వామి ఉన్నారు.



